ChimataMusic.com

# ఆకు చాటు పిందె తడిసే..

**చిత్రం: వేటగాడు (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

---

## పల్లవి:

అతడు: ఆకు చాటు పిందె తడిసే.. కోకమాటు పిల్ల తడిసే..
ఆకు చాటు పిందె తడిసే.. కోకమాటు పిల్ల తడిసే!!

ఆకాశ గంగొచ్చింది.. అందాలు ముంచెత్తింది..
గోదారి పొంగొచ్చింది.. కొంగుల్ని ముడి పెట్టింది!!

ఆమె: గోడ చాటు గువ్వ తడిసే.. గుండె మాటు గుట్టు తడిసే..
గోడ చాటు గువ్వ తడిసే.. గుండె మాటు గుట్టు తడిసే..

ఆకాశ గంగొచ్చింది.. అందాలు ముంచెత్తింది..
గోదారి పొంగొచ్చింది.. కొంగుల్ని ముడి పెట్టింది!!

## చరణం 1:

అతడు: ముద్దిచ్చి ఓ చినుకు ముత్యమై పోతుంటే.. అహ అహ.. అహ అహ..
చిగురాకు పాదాల సిరిమువ్వలవుతుంటే.. అహ అహ.. అహ అహ..

ఓ చినుకు నిను తాకి తడి ఆరిపోతుంటే..
ఓ చినుకు నిను తాకి తడి ఆరిపోతుంటే..

ఓ చినుకు నీ మెడలో నగలాగా నవ్వుతుంటే!!

ఆమె: నీ మాట విని మబ్బు మెరిసి..
అహా..జడివానలే కురిసి కురిసి..
వళ్ళు తడిసి.. వెల్లి విరిసి..
వలపు సరిగంగ తానాలు చెయ్యాలి!!

అ, ఆ: అహ అహా.. ఆహా.. అహ అహా.. ఆహా..

అతడు: ఆకు చాటు పిందె తడిసే.. కోకమాటు పిల్ల తడిసే..
ఆమె: ఆకాశ గంగొచ్చింది.. అందాలు ముంచెత్తింది..
గోదారి పొంగొచ్చింది.. కొంగుల్ని ముడి పెట్టింది!!

## చరణం 2:

ఆమె: మైమరచి ఓ మెరుపు నిన్నల్లుకుంటుంటే.. అహ అహా.. అహ అహా..
ఎదలోన ఓ మెరుపు పొదరిల్లు కడుతుంటే.. అహ అహా.. అహ అహా..

ఓ మెరుపు నీ చూపై ఉరిమేసి రమ్మంటే..
ఓ మెరుపు నీ నవ్వై నన్నే నమిలేస్తుంటే!!

అతడు: అహా.. నీ పాట విని మెరుపులొచ్చి..
అహా.. నీ విరిపులే ముడుపులిచ్చి..
చలిని పెంచి.. చెలిమి పంచి..
తలలు వెచ్చంగ తడి ఆర్చుకోవాలి!!

అ, ఆ: అహ అహా.. ఆహా.. అహ అహా.. ఆహా..

అతడు: ఆకు చాటు పిందె తడిసే.. అహ అహా.. అహ అహా..
కోకమాటు పిల్ల తడిసే.. అహ అహా.. అహ అహా..

ఆకు చాటు పిందె తడిసే.. కోకమాటు పిల్ల తడిసే..

**ఆమె:** ఆకాశ గంగొచ్చింది.. అందాలు ముంచెత్తింది..

గోదారి పొంగొచ్చింది.. కొంగుల్ని ముడి పెట్టింది!!